# దొంగా-దొర

అందే నారాయణస్వామి

"కొంప కూలిపోయింది బాబో"

"యేం కొంప కూలిపోవడం యేమిటి సుబ్బయ్యా?" అన్నాడు సిగరెట్టు పొగ వదులుతూ వేణుగోపాలం

అవతల కుర్చీలో కూర్చున్న వేణుగోపాలం స్నేహితుడు మూర్తి కళ్లప్పగించి ఆలకిస్తున్నాడు

"వందరూపాయలు అడిపొట్టన పెట్టానండి. రొయ్యను మారకంయేసి మంచిది తెద్దామని తిండికి వుంచుకున్న గింజలు గోడౌ అమ్మి వందరూపాయలు పెట్టెలో పెట్టి యింటికి తాళంయేసి హేమంతా పొలంలో కలుపు తియ్యబోయ్యానండి. సీకటిపడ్డాక యింటికొచ్చి సూసుకుంటే యేముందది. తాళం పగలకొట్టి వందరూపాయలూ ఎత్తికెళ్లాడండి" అన్నాడు సుబ్బయ్య.

"ఎవరు ఎత్తికెళ్లింది?" అన్నాడు వేణుగోపాలం.

"ఎవరో నాకు తెలుసు" అన్నాడు మూర్తి

"అయితే నీకుగూడా యేదో వాటా వున్నదన్నమాట" అన్నాడు వేణుపాలం

"అంత అదృష్టమా మనకు" అన్నాడు మూర్తి

"లేకపోతే వాడిపేరు నీకెలా తెలుస్తుంది?" అన్నాడు వేణుగోపాలం.

"వాటాయిసే యీ కరువురోజుల్లో మహారాజులా తీసుకుందును యిచ్చి పేద కనుగా వచ్చ్యాసి" అన్నాడు మూర్తి

"యీ దొంగకోలు కబుర్లకేం గాని వచ్చే తీసికెళ్ళిందెవరు సుబ్బయ్యా? అని అడిగాడు వేణుగోపాలం.

"యింకెవరు ఆ దొంగుంబాకా నోడు వరదతోలుగాడు" అన్నాడు సుబ్బయ్య.

"అది గది తప్పక వాడిమహిమే! తప్పు దొరికలేంది చీమయినా కుట్టదు" అన్నాడు మూర్తి

"నా దొత్తకెళ్ళినట్టు యిట్లా దుష్టాంత్రం సుబ్బయ్యా?" అన్నాడు వేణుగోపాలం.

"అడిప నేనండి ఆ సాయంత్రం రెండు పూర్లు మా వీదిన తిరిగాడంటండి మా పక్కింటోళ్లు చెప్పారండి. యెప్పుడో రాయి తీసుకో లేనోన్ని నేనే కనపడ్డానా ఆడికల్లకు? గిత్తజాతకు మంచిరొయ్యు వస్తదిగందా అని తిండిగింజలకు తిండిగింజలుగూడా అమ్మేశాను. కానిసా కూసిసా వందరూపాయలు యున్నాళ్లు లెక్క లుయిరుసుకుంటే పోగవు తియ్య మావుసురూ, మా పిల్లలవుసురూ, ఆడికన్నడు తగులుద్దో" అని వాపోయ్యాడు సుబ్బయ్య

"వుసురూ లేదు గిసురూ లేదు నీపుణ్యాన వాడు కాలిమీద కాలువేసుకుని మహారాజులా సెలరోజులు కూర్చుని తింటాడు" అని అందుకున్నాడు మూర్తి

"సెమలికంటినీరు వేటగానికేం ముద్దు!" అన్నాడు వేణుగోపాలం.

"అవన్నీ చూసుకుంటే పాపం వాడు బతికేదెట్లా? మొన్న పర్వతాలు ఏం చేశాడంటే ఒక కోమటిశెట్టిదగ్గర కెళ్లి రెండు రూపాలబియ్యం అప్పివ్వమన్నాడట వీడు విశ్వేశ్వరాయిడని తెలుసుగా. యిస్తే మళ్ళా రాదని లేదు పొమ్మన్నాడట కోమటిశెట్టి. నీపని యిట్లా వున్నదా అని పర్వతాలు ఆరాత్రి పూరు సరిగా మాపైనా మణగ లేదు కోమటిశెట్టి యింటితలుపులు పగలగొట్టి మానినన్ని బియ్యం పట్టుకెళ్ళాడట" అన్నాడు మూర్తి.


జాతీయ ప్రణాళిక ఋణానికి

విరివిగా చందాల నివ్వండి

— ఈ ఋణము —

★ జాతీయ ప్రవరుక్షీకనానికి అంకితమైనది.

★ దేశపు భవిష్యత్తుపై మన నమ్మకకు బాహ్య-చిహ్నము

★ జాతి భవితవ్యముపై మన సమష్టి విశ్వాస ప్రకటన.

జ్ఞాపకముంచుకొనండి

ఈ ఋణము

16-వ సెప్టెంబరుతో ముగుస్తుంది

ఇండియా భవిష్యత్తుకై పెట్టుబడి పెట్టండి

AC 582

# ★ దొంగ-దొర ★

[illegible]వరకు నయమే డబ్బూ దస్కం [illegible] పోకుండా గింజలతో చే[illegible]డు" అన్నాడు వేణుగోపాలం.

"వాడి పంతం అది; గింజలు అడిగాడు. గింజలనే పెట్టుకెళ్ళాడు." అన్నాడు మూర్తి.

"చేసింది అధమ స్త్రపుపని అయినప్పుడు వాడి పంతం యేమిటి నీ తలకాయ? డబ్బు వాడికేమన్నా చేదా? డబ్బూ దస్కం వాడి చేచిక్కకపోయి వుండాలి" అన్నాడు వేణుగోపాలం.

"అవునౌను. యెట్లయినా తెలివిగల బుర్ర తెలివిగల బుర్రే సుమా!" అన్నాడు మూర్తి.

"దొంగోడికి మంచీ చెడ్డా యేంటి! ఒకటని చూస్తాడా! యేది చిక్కితే అదే" అన్నాడు సుబ్బయ్య.

"యింతకీ వాడు పుట్టిన ఘడియ అటువంటిది. వాడి బతుకు అట్లా తెల్లవారవలసిందే" అన్నాడు మూర్తి.

"ముందినిముంచే యిటువంటి దొంగ వెధ్నాసులు బూమ్మీద పుట్టేం పుట్టకేం. పల్లని తండ్రులు, దీపం నిలిపే మాబోటి మారాజుల్ని చెప్పకోవాలిగాని" అన్నాడు సుబ్బయ్య వేణుగోపాలాన్నుద్దేశించి.

"మా వేణుగోపాలమా, బంగారు నాయన కదు! యీవూళ్లో యిటువంటివాణ్ణి ఇంకొకణ్ణి చూపించు?" అన్నాడు మూర్తి.

"నీ భద్రాజు బాగదలకేంలే" అన్నాడు వేణుగోపాలం.

"వావి భద్రాజు, బాగడలని నువ్వు తప్ప యీవూళ్ళో ఎవరిచేత అనిపిస్తావో అని కూడు పవాల్" అన్నాడు మూర్తి.

"అరు చెప్పింది నిబద్దేనండి. మంచి మారాజులనీ, యెండలో వుంచే వాళ్లని నీడకి తీస్తారనీ, తమర్నిగురించి చానా మంది చెప్పకుంటారండి యిన్నాల్లబట్టి మీ కాడ పనిచేస్తాను. తమురికునం నాకు తెలవదా యేంటండి" అన్నాడు సుబ్బయ్య.

"అపకారం చేసేవాళ్లనీ చెప్పకుంటారు. ఉపకారం చేసేవాళ్లనీ చెప్పకుంటారు. నిన్నూ నన్నూ యెవరు చెప్పకుంటారు సుబ్బయ్యా! మనమన్నీ అడవా చాపతు" అన్నాడు మూర్తి

ఆ మాటలకు వేణుగోపాలం నవ్వాడు. సుబ్బయ అన్నాడు. "బాయ్య మీదికి కుంపె ఎక్కించే మారాజులు యీ దెబ్బ తమురు ఆదుకోవాలి" అని

"అయితే పోలీసురిపోర్టు యివ్వకూడదు సుబ్బయ్యా?" అన్నాడు వేణుగోపాలం.

"మనకి సాచ్చ్యం యెవరు పలుకుతారండీ? అన్నాడు సుబ్బయ్య.

"సాక్ష్యం పలికినవాళ్ల పీకలు నులిమి వెయ్యడూ వాడు" అన్నాడు మూర్తి.

"రిపోర్టు చేస్తే పోయినసొమ్ము పోగా పోలీసోళ్లు పాలికో, పరకో వదిలిస్తారండి. వయిగా యివోటి దేనికి. సామ్యప్రోయి వశీపట్టినట్టు" అన్నాడు సుబ్బయ్య.

"పోలీసు రిపోర్టు చేసే మాటలతో వున్నదా మరి. మాటలతో వున్నది గాని" అన్నాడు మూర్తి.

"తింటే ఆకన్నే తిన్నయ్యండి. ఎద్దుని మారకం చెయ్యకపోతే పనిసాగదు ఈ దెబ్బలో తమురు ఆదుకోకపోతే యీల్లేగు. వందరూపాయలు యిప్పిస్తే, లోగా కీ, యిదీ, కలిపి పంటకల్లాల్లో తీర్చుకుంటానండి" అన్నాడు సుబ్బయ్య.

సుబ్బయ్య తన పొలంచేసే పాలికాపు నమ్మకైనవాడూ, నమ్మకమైనవాడూను. "అట్లాగైతే సుబ్బయ్యా పంటకల్లాల్లో తప్పక మొత్తం బాకీ యివ్వు" అంటూ వేణుగోపాలం యింట్లోకివెళ్లి వంద రూపాయలు తెచ్చి సుబ్బయ్యకిచ్చాడు.

సుబ్బయ్య పది రూపాయల నోట్లు పది లెక్కపెట్టుకుని "దీపం నిలబెట్టే మారాజులు చిరాయ్యత్తి దన్నం పెట్టుకోవాలి" అంటూ వెళ్ళిపోయ్యాడు.

"పాప వలిసినట్టు ఆ గొడవ వదిలిపోయింది ఇక స్వవిషయం ఇంట్లో యిబ్బందిగానూ వున్నది. నిన్ను అడగటానికి మనస్కరించకుండానూ వున్నది ఒక్క పది రూపాయిలు" అని ప్రయోగించాడు మూర్తి.

"అఘోరించు" అంటూ పర్సులోనించి పదిరూపాయల కాగితం తీసి మూర్తిమీదికి గిరవాటువేశాడు వేణుగోపాలం.


"ధన కనక వస్తువాహన పుత్రపౌత్రాభివృద్ధిరస్తు" నోటు మడిచి జేబులో పెట్టుకుంటూ అన్నాడు మూర్తి.

వేణుగోపాలం నవ్వి "ముష్టెత్తుకు తిండుకు బాగా పనికొచ్చేట్టున్నావు" అన్నాడు.

"అది కూడా సందేహమే" అంటూ మూర్తి దోవతీశాడు.

## 2

లోకంలో మంచివాళ్లనిగురించీ చెప్పకుంటారు. చెడ్డవాళ్లనిగురించీ చెప్పకుంటారు. ఆ గ్రామంలో వేణుగోపాలం, పరబ్రహ్మం, యిద్దర్నిగురించే చెప్పకుంటారు. వేణుగోపాలం ఔదార్యాన్ని గురించీ అతని సరదాలనిగురించీ చెప్పకుంటారు. అదీకాక వేణుగోపాలానికి బంధుప్రియుడనీ, స్నేహపాత్రుడనీ, కూడా పేరు వుంది. వావి కలిపినవాడల్లా అతనికి బంధువే! మాట కలిపిన వాడల్లా అతని స్నేహితుడే! ఎప్పుడుచూసినా అతనియింట అరడజనుమంది బంధువులతో, వెంట డజనుమంది స్నేహితులతో తక్కువవుండరు. మరి ఒక విశేషం స్నేహితులప్రోద్బలంవల్లనైతే




చలవాలనిచ్చు వైద్యులు : డాక్టర్ ఎస్. శంకున్ని మేనన్ L. I. M.

నేమి, అతనికి కలిగితే నేమి వేణుగోపాలం రెండుమూడుసార్లు ప్రసిద్ధ సినిమా తారలను తన గ్రామం రప్పించి గానకచేరీలు చేయించి గ్రామస్థులకు నేత్రపర్వం చేసి వాళ్ల మన్నన లందిన కళాపిపాసి. తండ్రి పోతూపోతూ అతనికి అరవై డెబ్భై వేల రూపాయల ఆస్తి వప్పగించి వెళ్ళాడు. తండ్రి ఎంగిలి చేత్తో కాకిని అదిలించేవాడు కాదట. వేణుగోపాలాన్ని చూసి తండ్రికి పేరు తెచ్చే కొడుకని అంతా మెచ్చుకుంటారు.

ఇక పర్వతాలు పగలుదూపింది రాత్రి బతకనివ్వడనీ, రైళ్లలో ట్రంకు పెట్టెలు మారుస్తాడనీ, రాత్రిళ్లు దార్లు కాస్తాడని పలువురు పలువిధాలుగా చెప్పుకుంటారు. ఒకసారి గ్రామమునసబుగారింట్లో పాత్ర పోయానుపోగా తెల్లవారితే దయ్యానే మునసబు వెట్టివాళ్లచేత పర్వతాలను పిలిపించి అడిగ్గా "యీమాత్రం దానికి నేను వస్తానని ఎలా అనుకున్నావు మామా?" అని నవ్వి "మనం పోతిక్కారాం పరక్కారాం: వంద రూపాయలకు తక్కువయితే ముట్టేదే లేదు" అన్నాడట. యిటువంటి కథలు అతన్ని గురించి గ్రామంలో చాలా వాడుకలో

గాక ప్రమాణంగా బొద్దుగా వుంటాడు. దుబ్బుమీసం; గిరజాలు. వయస్సు నలభై యేళ్లలోపు వుంటుంది.

ఒకరోజున యింటిబైట వసారాలో కూర్చుని వేణుగోపాలం స్నేహితులతో యిష్టాగోష్ఠి మాట్లాడుతూవుండగా తలవని తలంపుగా పర్వతాలు వచ్చి నిలబడి "సుబ్బయ్య నీదగ్గిర వందరూపాయలు అప్పు పట్టుకెళ్లాడుకదు అల్లుడా?" అని అడిగాడు. తెల్లటిబట్టలు వేసుకున్నాడు. తాగివున్నాడు లాగుంది. కళ్లు ఎర్రగా వున్నవి. మాటలు దూకుడుగా వస్తున్నవి.

అతని మాటలకు వేణుగోపాలం "పట్టుకెళ్లాడు, దేనికి?" అన్నాడు.

"అదికాదు అల్లుడా సుబ్బయ్య పిల్లలు గలవాడు కాని, బాకీకి వత్తిడి చెయ్యబోకు. నీడబ్బు ఎక్కడికీ పోదు. అతగాడు నాకు కొంచెం చుట్టం లే. యీ సంవత్సరం అతగాడు వేసిన పంటలన్నీ మంచి జబరుగా వున్నయ్. నీబాకీ దమ్మిడీలతో వస్తుంది. నీకు పుణ్యం వుంటుంది. గాని అల్లుడా అతణ్ణి మాత్రం యిబ్బంది పెట్టబోక" అంటూ ఆ తిమ్మిరిమీద చెప్పిందే చెప్పటం మొదలు


వున్నాయి. వసతి ఒకటి పొడగరి, అంత పొట్టి పెట్టాడు.

పిల్లి కళ్లుమూసుకుని పాలుతాగుతుంటే తనను ఎవ్వరూ చూడటంలేదనుకుంటుందట. అని వేణుగోపాలం లోలోన నవ్వుకుని "అలాగేలే" అని అతనికి సమాధానం చెప్పి పంపించాడు. అతడటు వెళ్ళగానే అక్కడ కూర్చున్న స్నేహితులు వేణుగోపాలాన్ని "బలే మామను కొట్టేశావు లేవోయ్. ఇక నీకేం తక్కువ" అని ఎగతాళి పట్టించారు.

## 3

ఇది జరిగిన నెలరోజులకు వేణుగోపాలం వాడుక ప్రకారం ఆనాటి రాత్రి చీట్ల విల్వమూసి వున్న పైకం అరువందలపైచిలుకు పెట్టెలో పెట్టి తాళం వేశాడు. మామూలు ప్రకారం భోజనం చేసి వచ్చిన స్నేహితులతో ముచ్చటించి వాళ్లను పంపి తాను పండుకునేసరికి పదిగంటలయింది.

అర్ధరాత్రి ఒంటిగంటవుతుంది. ఏదో శబ్దం కావడంవల్ల వేణుగోపాలానికి మెలకువ వచ్చి ఆలకించగా పక్కగదిలో ఏదో అలికిడి వినవచ్చింది ఆ గదిలోనే డబ్బు దస్కం పెట్టడం. వేణుగోపాలం లేచి గోడన వెలుగుతున్న బెడ్ లైటును చేత్తో పుచ్చుకుని వెళ్లి అవతల గదితలుపు తెరచి



బస్తీ ఆవు:

ఫొటో: టి. పరమేశ్వరసింగ్, (హనుమకొండ.)

## ★ దొంగ - దొర ★

లోనికి వెళ్లాడు. ఆ సన్నదీపం సగం చీకటిని మాత్రమే పోగొట్టింది. బీరువా అవతలకి నీడలో మనిషివున్నట్టు పొడకట్టగా కంగారుతో "ఎవరక్కడ?" అన్నాడు "నేనే" ఆ మాటలో ఎంత ధీమా! ఎంత నిబ్బరం! వేణుగోపాలానికి ముచ్చెమటలు పోసినవి ఆ గొంతును సుబ్బుగానే పోల్చుకోగలిగాడు – సర్వత్రా లు పెట్టె తెరచి వెదుకుతున్నాడు. తాను కేకలు పెడ్తావా అంటే దొంగతనానికి వచ్చిన వాడు అన్ని సన్నాహాలతో వస్తాడు అన్నిటికీ సిద్ధమై కూడా వస్తాడు. అరిస్తే పీక నులిమివేసి వెళ్లి నిశ్చింతగా జైల్లో కూర్చోగలడు. అందులో వాడు ఇంద్రజాల మహేంద్రజాలి. పోలీసువాళ్లు సైతం వాడిని పట్టుకోడానికి ఎన్నో ప్రయత్నాలు చేసి విఫలులయ్యారు ఎన్నిసార్లు వాడి ఇళ్లు సోదా చేసినా ఏమీ చిక్కలేదు ఎవరు వస్తే పదిమందికైనా జవాబు చెప్పగలడు. అయ్యో దేవుడా తాను అరిచేదా కానా ముందు వాడు తన నేమీ చేసిపోకుండా కాపాడుకోవాలి బైటికి పరిగెత్తుదామా అంటే ఎవరికైనా పిలుపుకు రావడానికి వెళ్తున్నాడనుకుని వెంటపడితే దేమో? కొంచ కదపడానికి అతనికి ధైర్యం ఆసనం లేదు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ఆత్మరక్షణ కోసం మార్గాలు వెదుకుతున్నాడు.

ఇంతలో దొంగ, తనపని పూర్తి చేసుకుని పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ తెరిచివున్న అతవల వాకిలినుండా వెళ్లిపోయ్యాడు. అతడు వెళ్లిపోగానే బ్రతుకుజీవుడా అని వేణుగోపాలం అటువైపు తలుపు బిగించి ఏంపోయిందో అని తెరిచివున్న పెట్టెలో చూశాడు. తాను రాత్రి చిట్టా నిల్వచూసి పెట్టిన పైకం ఎత్తుకెళ్లాడు. అందులో నగలుకూడా వున్నవి గాని వాటిని ముట్టుకో లేదు. పైకం పోయినా నగలు ఎత్తుకెళ్లనందుకు వేణుగోపాలం సంతోషించాడు.

ఆ మర్నాడు వేణుగోపాలం పోలీసు రిపోర్టు యిచ్చాడో లేదో గాని ఓ విశేషం జరిగింది ఉదయానే వేణుగోపాలం యింటికి సుబ్బయ్య నురిపోతూ వచ్చి వందరూపాయల బాకీ చెల్లించటం జరిగింది.

ఐతే యీవిషయం కథకు అంత ముఖ్యమైంది కాకపోయినా జరిగింది గాబట్టి చెప్పాను.

### 4

కాలప్రవాహంలో నాలుగు సంవత్సరాలు దొర్లిపోయినవి. ఈ నాలుగు సంవత్సరాల్లోనూ గ్రామంలో చాలా మార్పులు కలిగినవి. కొందరు ధనవంతులయ్యారు. కొందరు పేదవాళ్లయ్యారు కొన్ని యిళ్లు లేచినవి. కొన్ని యిళ్లు కూలినవి. కొందరు అధికార్లయ్యారు కొందరు అనధికార్లయ్యారు తూర్పువీధిలో గంగయ్య షావుకారు దివాళా ఎత్తాడు పెద్దబజారులో చిల్లరకొట్టు పెట్టిన నూరయ్య షావుకారయి మేడ కట్టాడు కంట్రాక్టులు చేసే బ్రా


1-వ పోటీలో రు. 16,600

2-వ పోటీలో రు. 18,650

పంచిపెట్టబడినది.

(స్వంత అడ్రెసుగల పోస్టు కవరు పంపినచో బహుమతిపొందిన వారి వివరములు పోటీదార్లకు పంపబడును.)

పోటీ నెం. 4 తంతి; *"Newera"*

# తప్పక ప్రయత్నించండి

గ్యారంటీ బహుమతులు :—

ప్రతి ఆల్ కరెక్టుకు రు. **2,125/-** ప్రతి మొదటి రెండు అడ్డము వరుసలు కరెక్టుగానున్న రు. **525/-** ప్రతి ఒక అడ్డ వరుస కరెక్టుగా నున్న రు **55/-** ప్రతి మొదటి అడ్డ నెంబర్లలో రెండు నెంబర్లు కరెక్టుగా నున్న రు. **5/-** మొదటి నెంబరు కరెక్టుగా నున్న రు. **1/-** (ప్రైజ్ ఓవర్) ఇవిగాక రు **355/;** రు **225/-** రు. **115/-** ఎక్కువ సంఖ్య ఎంట్రీలు పంపినవారికి బహుమతులుగా యివ్వబడును.

| | | | |
|---|---|---|---|
| 17 | 3 | 4 | 14 |
| 6 | 12 | 11 | 9 |
| 10 | 8 | 7 | 13 |
| 5 | 15 | 16 | 2 |

(2) నుండి (17) వరకుగల అంకెలు యీ గళ్ళలో వాడి నిలువుగా, అడ్డముగా అయిమూలగా ఎటుకూడినా అన్ని ప్రక్కలనుండి మొత్తం (38) వచ్చేట్లు వేయాలి ఒక అంకెఒకమారే వాడాలి

ఇండియాలో ఆఖరు పోస్టింగు తేది 4-10-54. } ఫలితము
విదేశాలనుండిఅయినచో ఆఖరుతేది 27-9-54. } 13-10-54

ప్రవేశ రుసుము : ఒక ఎంట్రీకి రు. 1/- నాలుగు ఎంట్రీలకు రు. 3/- పదహారు ఎంట్రీలకు రు 10/-.

**నిబంధనలు** - నిర్ణయించిన ఫీజుతో కూడా సాదా కాకితముమీద ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చును. మనియార్డరు రసీదు, లేక ఇండియన్ పోస్టల్ ఆర్డరు లేక బ్యాంకు డ్రాఫ్టు ఎంట్రీలవెంట ఫీజుగా పంపవలెను (విదేశాలనుండి పంపు ఎంట్రీలవెంట బ్రిటిష్ పోస్టల్ ఆర్డర్లే పంపవలెను.) మీ అడ్రసు పేరు స్పష్టముగా మనియార్డరు కూపనుమీద వ్రాయాలి సొల్యూషనుకు ఇంగ్లీషు అంకెలే వాడాలి మీరట్ కంటోన్మెంటులోని పంజాబ్ నేషనల్ బ్యాంకు లిమిటెడ్‌లో డిపాజిట్ చేయబడియున్న సొల్యూషన్‌తో గాని లేక దానివరుసలతో గాని సరిపోలియున్న వే కరెక్టు సొల్యూషనులనియు లేక కరెక్టు వరుసలనియు అంగీకరింపబడును. ఇంగ్లీషులోనే ఉత్తరాలు వ్రాయాలి. ఎంట్రీలతో కూడా స్వంత అడ్రసు గల పోస్టు స్టాంపు వేసిన కవరు పంపండి, ఫలితములు ప్రకటింపబడిన వారం రోజుల్లోగా ఫలితము, బహుమతులు గెలిచినవారి పట్టీ పంపబడును

ప్రమోటర్ తీర్మానము ఆఖరు, న్యాయబద్ధమైనది. మా పోటీలో పాల్గొనుటకు యిది ప్రాధాన్యమైనది.

34

| | | | |
|---|---|---|---|
| 3 | 7 | 14 | 10 |
| 2 | 12 | 5 | 15 |
| 16 | 6 | 11 | 1 |
| 13 | 9 | 4 | 8 |

మీ ఎంట్రీలు పంపవలసిన అడ్రసు :

**NEW ERA COMPETITIONS**

P B 15, The Mall, (230) MEERUT CANTT. (INDIA.)

పంతులు యం. యల్. ఏ. అయి కూచున్నాడు

వేణుగోపాలం ఆస్తంతా పోయి తిండికి కూడా లేకుండాపోయింది. బెల్లంవున్నప్పుడే చీమలుచేరేది. డబ్బున్నప్పుడు అతని చుట్టూ మూగిన స్నేహితు లెవళ్లూ అతణ్ణి కన్నెత్తైనా చూడటంలేదు. అతడు బజారున నడుస్తుంటె ఎంతో గౌరవించిన వాళ్లంతా యిప్పుడు పలకరించడమైనా లేదు. డబ్బు లేకపోయిన తరువాత మనిషి దేనికి పనికివస్తాడు! నిప్పు బొగ్గను ఆవహించినంతసేపు కళకళలాడుతూ రత్నంలా మెరిసిపోతుంది. నిప్పు ఆరిపోగానే మళ్ళా యెప్పటి మసిబొగ్గే. మానవుడి జీవితం గూడా అంతే. వేణుగోపాలం మాసిన బట్టలతో పిచ్చివాడిలా వీధులవెంట తిరుగుతున్నాడు.

పర్వతాలు బాగుపడ్డాడు. దాదాపు రెండు సంవత్సరాల క్రితం ఒక కేసులో అతనికి మూడు మాసాల శిక్ష పడ్డది. శిక్ష చేసి వచ్చాక అతనికేం కలిగిందో గాని బజార్లో కిళ్లీ కొట్టం పెట్టాడు. పెట్టిన వేళావిశేషం ఎటువంటిదో గాని బాగా పుంజుకున్నాడు. అదివరకు వున్న తాటాకుల పాక తీసివేసి పెంకుటి యిల్లు కట్టాడు. రెండెకరాల పొలంగూడా కొన్నాడు. డబ్బులోనే అన్ని సుగుణాలూ వున్నవి కాబోలు, మనిషిదగ్గర ఏమి శాంతం, ఏమి వినయం, ఏమి నేర్పు, మీద ప్రశాస్త్రే గనుపడుతున్నాడు. వెనకటి పర్వతాలుకూ యిప్పటి పర్వతాలుకూ యేమాత్రం పోలిక లేదు. బుద్ధితోపాటు అతని వేషంగూడా మారిపోయింది. మీసాలు తీయించి పిలక పెట్టి నుదుట తిరుమణి తిరుచూర్ణం ధరిస్తున్నాడు. కొట్టుదగ్గిరికి ఎవరువచ్చినా "నమస్తే" అంటున్నాడు. ఒకళ్లకు పాతికో పరకో బదులివ్వడం తేసు తెచ్చుకోవడం, ఇప్పుడతనికి గ్రామంలో పరపతి, మంచిమంచి వాళ్లతో స్నేహమూ ఏర్పడ్డది. అతడు యీ డబ్బంతా చాటుగా కొపుసారా వ్యాపారం పెట్టి సంపాయించాడని కొందరు, ఎక్కడో దూర స్థలంలో కన్నంవేసి కొల్లగొట్టుకొచ్చాడని కొందరు గ్రామంలో చెప్పుకుంటారు. ఏది ఎంతవరకు నిజమో మనకు తెలియదు.

## 5

కరువురాక్షసి కోరగి కోడా బిక్కను విరుచుకు తింటున్నది. రూపాయికి పది గిద్దల బియ్యం. యేవస్తువు పట్టుకోబోయినా మండిపోతున్నది. పేదా, సాదా కూడూ, గుడ్డకోసం అలమటించి పోతున్నారు.

గ్రామంలో మళ్లా చొరుదుగా అక్కడక్కడ దొంగతనాలు జరగడం మొదలు పెట్టినవి. గింజలు ఎత్తుకెళ్ళారని ఒకళ్ళు, బట్టలు పోయినయ్యని ఒకళ్ళు, డబ్బు దస్కం నగా నాణెం ఎత్తుకెళ్ళారని కొందరు యిట్లా గ్రామమంతా అలజడిగా వున్నది. యీ రెండుసంవత్సరాలబట్టి గ్రామంలో చీమ చిటుక్కుమనలేదు. ప్రజలు నిశ్చింతగా నిద్రపోతున్నారు. దొంగచెయ్యి ఆగుతుందా? పర్వతాలు మళ్ళా కన్నువిప్పాడని అంతా అనుకోజొచ్చారు.

* * *

ఆరోజున పర్వతాలు యింట్లోనే దొంగతనం జరిగింది. ఆరాత్రి పరస్థలం వాళ్లనుంటూ వచ్చిన యిద్దరు అతిథులకు పర్వతాలు, భార్యచేత భోజనం పెట్టించి వాళ్లని అవతల భజనమందిరంమీద పండుకుంటామంటే చాప యిచ్చాడు. వాడుక ప్రకారం వాళ్లూ భోజనాలుచేసి పదింటికల్లా వైట వసారాలో పండుకున్నారు. ముందు తన మంచం, మధ్య పిల్లలూ తర్వాత భార్యా పండుకున్నారు.

అర్ధరాత్రి అంతా నిద్రలోవున్న సమయంలో పర్వతాలు భార్య "దొంగ! దొంగ! మెళ్లో కాసులు తెంచాడు" అంటూ గల్లంతుగా లేచింది. నిద్రపోతున్న పర్వతాలు త్రుళ్లిపడి లేచాడు. భార్య యింకా కేకలు వేస్తూనేవున్నది. యిందాక వచ్చిన అతిథులే యీపని చేసివుంటారు. దొంగలు సుట్టూ మట్టూ తెలుసుకోడానికి అనేక వేషాలతో యిట్లాగే వస్తారు. యీ విషయంలో తనకు తెలియందేమిటి? యీ ఆలోచన అతని బుర్రలో త్రుటికాలంలో మెరిసింది. వీధివాకిలికి తలుపు లేదు. నిద్రలేచిన పర్వతాలు చప్పున మూలలో కర్రతీసుకుని కాసులు తెంచుకొని పరిగెత్తుతున్న దొంగ వెంట పడ్డాడు. యింతలో ఆ గల్లంతుకు యిరుగు పొరుగువాళ్లు లేచి తలుపులు తెరుచుకుని వచ్చారు. అందుకుండా పరిగెత్తుతున్న దొంగమీదికి పర్వతాలు చేతులో కర్ర విసిరివేశాడు. దొంగ అమ్మో అంటూ నేలమీద కూలబడ్డాడు. అంతా కలిసి దొంగను సమీపించి ఆశ్చర్యపోయ్యారు అతడు వేణుగోపాలం ★


పసిపిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు

**జమ్మి వారి "లివర్ క్యూర్"**

**నెలసరి మకాములు.**

రోగుల సదుపాయము కొరకు, ఈ దిగువ తెలిపిన ప్రదేశాలలో నెలనెలా అదే విధముగా తేదీలలో మా డాక్టరును సంప్రతించుటకు ఏర్పాట్లు గావించబడినవి

సంప్రతించు వేళలు: ఉదయం: 9 గం॥ నుండి 11 గం॥ వరకు మాత్రమే
మధ్యాహ్నం: 3 గం॥ నుండి సా. 6 గం॥ వరకు మాత్రమే

| ఊరు | తేది | విలాసము |
| --- | --- | --- |
| నెల్లూరు | 6-వ తేది (మధ్యాహ్నం మాత్రమే) | మె॥ సి. ఆర్. గోపాల్ బ్రదర్స్, కెమిస్టులు, ట్రంక్ రోడ్డు |
| సికిందరాబాదు | 8 వ తేది (రెండుపూటలూ) | మె॥ డి. జె. పరేక్ అండ్ కంపెనీ, జామ్స్ట్రీట్ |
| హైదరాబాదు | 9వ తేది (రెండుపూటలూ) | మె॥ డి. జె. పరేక్ అండ్ కంపెనీ, రెసిడెన్సీ రోడ్డు |
| తెనాలి | 12 వ తేది (ఉదయం మాత్రమే) | మె॥ గుడివాడ హనుమంతరావు, జనరల్ మర్చంట్సు |
| గుంటూరు | 14 వ తేది (రెండుపూటలూ) | మె॥ జయా మెడికల్స్, మెయిన్ రోడ్డు. |
| మచిలీపట్నం | 16 వ తేది (రెండుపూటలూ) | మె॥ ఆనందా ఫార్మసీ, కెమిస్టులు, మెయిన్ రోడ్డు, |
| ఏలూరు | 18 వ తేదీ (రెండుపూటలూ) | మె॥ రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు, |
| రాజమండ్రి | 19 వ తేది (రెండుపూటలూ) | మె॥ ఈశ్వరదాస్ & కంపెనీ, మెయిన్ రోడ్డు. |
| కాకినాడ | 20 వ తేది (రెండుపూటలూ) | మె॥ వి. ఎల్. మూర్తి & సన్స్, కెమిస్టులు, డ్రగ్గిస్టులు, మెయిన్ రోడ్డు. |
| విశాఖపట్నం | 21-వ తేది (రెండుపూటలూ) | మె॥ వజాగ్ మెడికల్ స్టోర్స్, మెయిన్ రోడ్డు. |

**జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్**

హెడ్డాఫీసు — మద్రాసు 4

గవర్నరు పేట, విజయవాడ — ఓరుగంటివారివీధి, విజయనగరం.